

మెట్‌పల్లిలో బాలుడి కిడ్నాప్ కలకలం 8లో..

ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య 7లో..

సమస్యలు పరిష్కరిస్తాం

● గురుకులాలకు నిధులు సమకూరుస్తాం ● రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



పెద్దాపూర్ గురుకులంలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 13: ప్రజాపక్ష ప్రభుత్వంతో రాష్ట్రంలోని విద్య, వైద్యం సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. 15 రోజుల వ్యవధిలో గురుకుల పాఠశాలల్లో ఇరువురు విద్యార్థులు అనుమానస్పదంగా మృతి చెందడం, మరో నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగించిందన్నారు.

గురుకులంలో జరిగిన ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మైపాల్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించారు. కంటతడి పెట్టిన తల్లిదండ్రుల ఆవేదనను చూసి డిప్యూటీ సీఎం భావోద్వేగానికి గురయ్యారు. ఇరు కుటుంబాలతో పాటు పాఠశాలలోని విద్యార్థులతో సమావేశమై భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎక్స్‌గ్రేషియాతో పాటు విద్యార్హతకు అనుగుణంగా ఔట్‌సోర్సింగ్ కింద గురుకులంలో ఉద్యోగం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని గురుకులాలను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయడానికి సిద్ధమవగా ఇంతలోనే ఇలాంటి ఘటన జరగడం బాధాకరమన్నారు. గురుకులంలోని సమస్యలపై నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దాని ఆధారంగా విచారణ చేపడుతామన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ ఆదేశాల మేరకు తాను గురుకులాన్ని సందర్శించానని, కావాల్సిన నిధులు మంజూరుచేయాలని సూచించారన్నారు.



కిటికీల తీరును పరిశీలిస్తున్న భట్టి విక్రమార్క, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, జూపల్లి నర్సింగారావు

ఇదిలా ఉండగా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మల్లన్న గుడిని కట్టాలి...నిత్యం పూజలు చేపట్టాలని, లేకుంటే బలి తీసుకుంటానని ఓ విద్యార్థి తల్లి పూనకంతో ఊగిపోయింది. ఈ సంఘటన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో చోటు చేసుకుంది. అక్కడే ఉన్న కొందరు ఏమైందని ప్రశ్నించగా నా గుడిని తొలగించారని, మళ్లీ గుడిని ఏర్పాటు చేయాలి, నిత్యం పూజలు చేయాలనే విషయం ఇది వరకు నాగ దేవత రూపంలో తెలిపానన్నది.

విద్యార్థుల మృతి బాధాకరం..

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

గురుకుల పాఠశాలలో జరిగి న ఘటన చాలా బాధాకరమని, సమాచారం తెలియగానే డిప్యూటీ సీఎంను పరిశీలించాలని తీసుకోని రావడం జరిగిందని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తామంతా ఇటువంటి స్కూల్‌లోనే చదువుకొని ఎదిగి వచ్చామన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రంలో గురుకులాలు బాగవుతాయని భావించాం, కానీ కనీసం పక్కా భవనాలు కూడా నిర్మించలేదన్నారు. పది సంవత్సరాల్లో పాఠశాలలోని మెస్‌చార్జీలు కూడా క్లియర్ చేయలేదని విమర్శించారు.

పునరావృతం కాకుండా చర్యలు...

రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గురుకులాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెద్దాపూర్ గురుకులంలో జరిగిన ఘటన తెలయగానే చాలా బాధను కలిగించిందని పాఠశాలలోని జరిగిన సంఘటనను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పర్యటించాలని కోరగా వెంటనే స్పందించి వచ్చారన్నారు. మృతి చెందిన విద్యార్థులకు భరోసా కల్పించి న్యాయం చేయాలని కోరామన్నారు. గురుకుల పాఠశాలను సందర్శించి తప్పకుండా అభివృద్ధి చెద్దామన్నారని పేర్కొన్నారు.

గురుకులాలను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

రాష్ట్రంలోని గురుకులాలను ప్రక్షాళన చేసి సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ డిప్యూటీ సీఎంను కోరారు. గత ప్రభుత్వం హయాంలో గురుకుల పాఠశాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం చేపట్టిందన్నారు. కానీ రాష్ట్రంలో గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఇప్పటి వరకు 36 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి మండలంలో పర్యటించడానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు స్వాగతం పలికారు. మంగళవారం మండలంలోని బండ లింగాపూర్ గ్రామ శివారులోని గండి హనుమాన్ ఆలయం వద్ద ఆయన డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి దర్శించుకున్నారు. అనంతరం పెద్దాపూర్ గురుకులం పాఠశాలకు బయలు దేరారు. పాఠశాలకు వచ్చిన ఆయనకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే లు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, సత్యనారాయణ, సత్యం, సంజయ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మకుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, సత్యనారాయణ డాక్టర్ సంజయ్, సత్యం, నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణరావు, అల్లూరి మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న భట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం పర్యటన సాగిందిలా...

పెద్దాపూర్ గురుకుల పాఠశాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం సందర్శించారు. డిప్యూటీ సీఎం రోడ్డు మార్గాన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మీదుగా మధ్యాహ్నం 12:45 గంటలకు పాఠశాలకు చేరుకున్నారు. 12:50కి పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ఒంటి గంటకు మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. 1:10 నిమిషాలకు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 3:00 గంటలకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 3:20 నిమిషాలకు గురుకులం సందర్శించారు. 3:45 నిమిషాలకు సమావేశంలో పాల్గొన్నారు. 4:30 నిమిషాలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

నరసింహుడి సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు



గండదీపంలో నూనెపోస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి, ఆగస్టు 13: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చారణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయం పక్షాన స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. ఆయన వెంట ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నవీన్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న అధికారులు

వెల్గటూర్, ఆగస్టు 13: ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంగళవారం అధికారులు, నాయకులు సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఏడుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు, 240 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేశారు. కానీ జిల్లాలో మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఉండడంతో మండలంలో అడ్లూరి పర్యటన రద్దు అయింది. విప్ ఆదేశాల మేరకు అధికారులు, స్థానిక నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, మురళి, ఉదయ్, సందీప్‌రెడ్డి, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

రైస్ మిల్లుపై దాడులు

350 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కోరుట్ల, ఆగస్టు 13 : పట్టణంలో వాస్ ట్రేడర్స్ గణేష్ ఇండస్ట్రీట్‌లో మంగళవారం సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. వేములవాడ రోడ్డులోని గణేష్ ఇండస్ట్రీలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ, డీటీఎస్ ఉమాపతి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ట్రేడర్స్‌లో అక్రమంగా నిలువ ఉన్న 350 క్వింటాల్ల రెషన్ బియ్యం గుర్తించారు. బియ్యం స్వాధీనం చేసుకుని 6 ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని స్థానికంగా ఉన్న రేషన్ నిలువ గోదాంలోకి తరలించారు. గోదాంలో ఉన్న నిలువలతో పాటు స్వాధీనం చేసుకున్న బియ్యం వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

అస్వస్థతకు గురైన దివ్యాంగుడికి కాంగ్రెస్ కార్యకర్తల చేయూత



దివ్యాంగున్ని తరలిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

జగిత్యాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పెద్దాపూర్ గురుకుల పాఠశాల సందర్శనకు మంగళవారం వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన ఓ దివ్యాంగుడు సొమ్మసిల్లి పడిపోగా టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, కాంగ్రెస్ నాయకులు అడువాల లక్ష్మణ్, ఆకుల ప్రవీణ్ చేయూతనందించారు. వెంటనే దివ్యాంగుడికి మంచి నీరు అందించి సపర్యలు చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్దకు తీసుకవెళ్లి వినతి పత్రం అందింపజేశారు.

హాస్టల్‌లో విద్యార్థులకు అస్వస్థత

జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స

జగిత్యాల/గొల్లపల్లి ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి మండలంలోని మహాత్మా జ్యోతి రావుపూలే వసతి గృహంలో ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో 9వ తరగతి చదువుకుంటున్న అమిత, శ్రావ్య, రిషితతో పాటు పదవ తరగతికి చెందిన భవ్యశ్రీ, శ్రీజలు తీవ్ర అస్వస్థతకు గురవగా, అంబులెన్స్‌లో జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఇదే విషయంపై పాఠశాల సిబ్బందిని అడగగా మధ్యాహ్నం భోజనం తర్వాత విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించామని, ఖోఖో ఆడిన ఐదుగురు అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించామన్నారు. పోషకులు మాత్రం తమకు హాస్టల్ నుంచి ఫోన్ చేసి పాప కళ్లు తిరిగి పడిపోయిందని, ప్రభుత్వాసుపత్రికి రావాలని ఫోన్ ద్వారా పేర్కొన్నారన్నారు. కేవలం ఫుడ్ పాయిజన్ వల్లనే ఇలా జరిగి ఉంటుందని పోషకుల బంధువులు ఆరోపించారు. ఈ ఘటనపై వైద్య శాఖ అధికారులకు ఫోన్ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విద్యార్థుల పరిస్థితిని తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించినట్లు సమాచారం.

ఫుడ్‌పాయిజన్ వార్తల్లో నిజం లేదు

జిల్లా వైద్యాధికారి సమియొద్దీన్

జగిత్యాలరూరల్ : గొల్లపల్లి మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు హైపర్ వెంటిలేషన్ వల్లనే అస్వస్థతకు గురయ్యారని, ఫుడ్‌పాయిజన్ జరిగిందని వస్తున్న వార్తల్లో నిజంలేదని జిల్లా వైద్యాధికారి సమియొద్దీన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి విద్యార్థులను తరలించగా జిల్లా వైద్యాధికారి సమియొద్దీన్, జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ ఆస్పత్రిని సందర్శించి ఆరోగ్యపరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందన్నారు. కొందరు ఫుడ్‌పాయిజన్ వల్ల అస్వస్థతకు గురయ్యారని తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండించారు.



ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న విద్యార్థినులు

ఎస్‌ఈ సేవలు అభినందనీయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 13: ట్రాన్స్ కో ఎస్ఈగా సేవలందించిన సత్యనారాయణ సేవలు అభినందనీయం అని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గత నెల 31న ఎస్ఇ సత్యనారాయణ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వీకేబీ ఫంక్షన్‌హాల్‌లో అధికారులు, సిబ్బంది, వివిధ యూనియన్‌ల బాధ్యులు, అసోసియేషన్ సభ్యులు కాంట్రాక్టర్‌లు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 33ఏళ్లుగా వినియోగదారులకు, విద్యుత్ సంస్థకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ గంగాధర్, ఎస్ఏవో తిరుపతి, డీఈలు గంగారాం, రాజిరెడ్డి, తిరుపతి, రవీంధర్, అంజయ్యతో పాటు వివిధ హోదాల అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా..

బంద్ విజయవంతం



జగిత్యాలలో ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల అర్బన్/జగిత్యాలరూరల్, ఆగస్టు 13 : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులలో మృతి చెందిన వారికి మద్దతుగా హిందూ ఐక్య సంఘాల వేదిక ఇచ్చిన జగిత్యాల పట్టణ బంద్ విజయ వంతమైంది. పట్టణంలోని హోటళ్లు, వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు, షాపింగ్ సెంటర్లు సినిమా థియేటర్లు అందరు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ బంద్‌లో అత్య వసర సేవలకు సంబంధించి మందుల దుకాణాలు, ఆస్పత్రులకు మినహాయింపు కల్పించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు పట్టణంలోని వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో కలియతిరుగుతూ బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ఆదేశాల మేరకు పట్టణ పోలీసులు ప్రము ఖకూడళ్లలో బందోబస్తు నిర్వహించారు.

ధర్మపురి: బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల్లో హిందువులపై జరుగుతున్న నర మేధానికి నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో నిర్వహించిన బంద్ మంగళవారం విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రభుత్వ, ప్రేవేట్ పాఠశాలలు, సినిమా థియేటర్ మూసి వేశారు. ఉదయం నుంచి హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సభ్యులు బైక్‌ల పైన పట్టణంలో తిరుగుతూ బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శివాజీ విగ్రహం నుంచి నంది చౌక్ వరకు హిందూ ఐక్య వేదిక సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది బందో బస్తు నిర్వహించారు.

రాయికల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని భూపతిపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం బంద్ విజయవంతమైంది. పలు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.



రాయికల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పలు పార్టీల నాయకులు



ధర్మపురిలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

కొడిమ్యాల : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మంగళవారం హిందూ ఏక్తా సమాజ్ కొడిమ్యాల శాఖ ఆధ్వర్యంలో కొడిమ్యాల పట్టణ బందును నిర్వహించారు. గ్రామంలో ర్యాలీని ర్వహించారు. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్ శాంతి యుతంగా బంద్ పాటించాయి. హిందూ ఏక్తా సమాజ్ కొడిమ్యాల శాఖ నాయకులు పాల్గొన్నారు.

మల్యాల: మల్యాలలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. అన్నీ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు తదితరవి బంద్ పాటించాయి. యాగండ్ల లక్ష్మినారాయణ, బుదారపు శంకర్, దూస నాగ భూషణం, బొట్ల ప్రసాద్, వెంకటస్వామి యాదవ్, మల్లేశం పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇచ్చిన బందు పిలుపు మడలంలోని పైడిమడుగులో విజయవంతంగా ముగిసింది. హిందూ ఐక్యవేదిక సభ్యులు ర్యాలీ నిర్వహించి దుకాణ యజమానులను బందుకు సహకారం అందించాలని కోరారు. దుకాణదారులు బందుకు స్వచ్ఛందంగా మద్దతు పలికి దుకాణాలను బందు చేసి ర్యాలీలో పాల్గొన్నారు.

ఒంటరితనం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13: ఒంటిరితనంతో పాటు అనారోగ్య సమస్యలు భరించలేక వృద్ధుడు కొప్పు శంకర్ (72) ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన శంకర్ తన భార్య పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఉండేవారు. భార్యాపిల్లలతో గొడవ పడి 20 ఏళ్ల కిందట శంకర్ తన స్వగ్రామానికి వచ్చి చిన్నపాటి రేకుల షెడ్డులో ఒంటరిగా జీవిస్తున్నాడు. గ్రామంలో పశువుల కాపరిగా కొనసాగుతుండేవాడు. ఇటీవల అనారోగ్యానికి గురైన శంకర్ ఒంటరితనం, అనారోగ్యం వల్ల మనస్తాపం చెంది రేకుల షెడ్డులో ఉరివేసుకుని చనిపోయాడు. ఇంటిలో నుంచి దుర్వాసన రావడంతో చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య హన్మవ్వ గ్రామానికి చేరుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమాకాంత్ తెలిపారు.



వేణుగోపాల్ రెడ్డి

ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవానికి ఆహ్వానం

వీణవంక, ఆగస్టు 13: న్యూఢిల్లీలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనాలని మండలంలోని ఘన్ముక్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పదో తరగతి విద్యార్థి బావు శ్రీశాంత్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. రాష్ట్రంలోని ఐదుగురు ఉపాధ్యాయులు, ఐదుగురు విద్యార్థులకు అవకాశం దక్కింది. వీరు మూడు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి కేంద్ర విద్యాశాఖ మంత్రితో సమావేశంలో పాల్గొంటారు. ఎంపికైన వారిని మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, డీఈవో జనార్దన్‌రావు అభినందించారు.



బావు శ్రీశాంత్

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, ఆగస్టు 13: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమతి లేకుండా మానేరు వాగు నుంచి ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ తరలించారు. పోతిరెడ్డిపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ చెవుల అనిల్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తోట తిరుపతి తెలిపారు.

అప్పుల బాధతో వృద్ధుడి ఆత్మహత్య

బోయినపల్లి, ఆగస్టు 13: అప్పులు తీర్చే మార్గం లేక ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్సై పృథ్వీదర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్కాపురం రాజయ్య (60) తన ఇద్దరు కుమారులను ఉపాధి కోసం గల్ఫ్‌కు పంపించాడు. వారిద్దరూ అక్కడ సరైన జీతం లేకపోవడంతో ఇంటికి వచ్చారు. అంతే కాకుండా రాజయ్య కుమార్తె వివాహానికి అప్పు చేశాడు. గల్ఫ్ అప్పులు, కుమార్తె పెళ్లికి చేసిన అప్పులు పెరగడంతో రాజయ్య తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. సోమవారం రాత్రి ఇంట్లో నుంచి బయటికి వెళ్లి గ్రామ శివారులో ఉన్న కొండపోచమ్మ వద్ద ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రాఖీ పౌర్ణమికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

భగత్‌నగర్, ఆగస్టు13: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఆర్టీసీ అదనపు బస్సులు నడిపించనున్నట్లు ఆర్‌ఎం ఎస్.సుచరిత అన్నారు. మంగళవారం కరీంనగర్ బస్‌స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరంలో రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం అమలు, ఈనెల 19న రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు ఈనెల 14న 83 బస్సులు, 16న 58 బస్సులు, 17న 145 బస్సులు మొత్తం 286 బస్సులు నడిపించనున్నామన్నారు. కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు 19న 150 బస్సులు, 20న 150 బస్సులు, 21న 140 బస్సులు మొత్తం 440 బస్సులు కలుపుకుని మొత్తం 726 బస్సులు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి రీజినల్ మేనేజర్స్ (మెకానికల్, ఆపరేషన్స్) కె.సత్యనారాయణ, ఎస్ భూపతిరెడ్డి, అన్ని డిపోల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాలుడిపై కుక్క దాడి

చందుర్తి, ఆగస్టు 13 : అంగన్‌వాడీ కేంద్రంలో నాలుగు సంవత్సరాల బాలుడిపై కుక్క దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కటకం హరిత తన కుమారుడైన ఆరుష్‌ను మంగళవారం ఉదయం అంగన్‌వాడీకి పంపించింది. ఆరుష్‌తో పాటు మరో బాలుడిని మూత్ర విసర్జన కోసం ఆయా లచ్చవ్వ మూత్రశాల వద్దకు తీసుకువెళ్లింది. బాలుడు మూత్రశాల డోర్ తీసి లోపలికి వెళ్లగానే, అందులోనే ఉన్న కుక్క ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసింది. ఈ సంఘటనలో బాలుడి చెవి భాగంలో తీవ్ర గాయమైంది. బాలుడి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మొదట వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి సిరిసిల్ల ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అంగన్‌వాడీలో కుక్క దాడి చేయడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

గూడెంలో చిన్నారులపై..

ఓదెల: మండలంలోని గూడెంలో మంగళవారం కుక్కల గుంపు స్వైర విహారం చేసి పలువురిపై దాడికి పాల్పడ్డాయి. దీంతో రేగుల ఈశ్వర్ ప్రసాద్, రేగుల వినయ్ అనే చిన్నారుల పొట్టల్లో, చేతులకు గాయాలయ్యాయి. సోమవారం రాత్రి కూడా ఇళ్లలో నుంచి బయటికి వచ్చిన పలువురిపై కుక్కల గుంపు ఆకస్మాత్తుగా దాడి చేసి మరో అయిదుగురు వ్యక్తులను నోట కరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్థులు రాత్రింబవళ్లు బయటకు రావాలంటే భయందోళనలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల నివారణ చర్యలు చేపట్టి, గాయాలకు గురైన వారికి గ్రామంలోని వైద్య చికిత్సలు అందించాలని కోరారు.



చెవికి గాయంతో బాలుడు

కథలాపూర్‌లో టెలికాం కేబుల్ చోరీ

కథలాపూర్, ఆగస్టు 13 : మండల కేంద్రంలో మంగళవారం టెలికాం శాఖకు చెందిన కేబుల్‌ను కొందరు వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వరద కాలువ పక్కన నుంచి గతంలో భూష ణరావుపేటకు టెలిఫోన్ సదుపాయం కల్పించేందుకు ఈ కేబుల్ వేశారు. అయితే సుమారుజీ ఐదుగురు వ్యక్తులు తాము టెలికాం విభాగానికి చెందిన వారమని పేర్కొంటూ కేబుల్ కోసుకు వెళ్లారు. ఈ క్రమంలో అటు వైపు వెళ్లే పలువురు రైతులు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసులు సంబంధిత అధికారులకు సమాచారం అందించగా ఎస్‌డీఈ చిన్నయ్య, జేటీవో అశోక్‌కుమార్, లైన్‌మెన్ సంఘటనా స్థలంకు చేరుకున్నారు. వరద కాలువ వెంబడి కోసిన కేబుల్‌ను దాచి ఉంచినట్టు కనిపెట్టారు. సుమారు వంద మీటర్ల మేర రూ. 60 వేల విలువైన కేబుల్ కోసి వేసినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. పోలీసులు కేబుల్‌ను చోరీ చేసిన దొంగలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది.

బకాయిలు వసూళ్లపై దృష్టి సారించాలి

రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం



సిరిసిల్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వాహనదారుల నుంచి రావాల్సిన పన్నుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం సూచించారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైమాసిక పన్నులను సకాలంలో చెల్లించే విధంగా వాహన దారులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిలో యువకులే ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రమాదాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో ఉన్న కార్యాలయం అనువుగా లేదని వాహనాదారులు తమ దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. కార్యాలయాన్ని అన్ని సౌకర్యాలతో ఉండే భవనంలోకి మారుస్తామని తెలిపారు. తనిఖీల్లో జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య



రాజేందర్(ఫైల్)

మెట్‌పల్లి , ఆగస్టు 13 (ఇబ్రహీంపట్నం): పట్టణంలోని ఓ రెస్టారెంట్‌లో మంగవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన బాలి రాజేందర్(48) అనే వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మెట్‌పల్లి ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజేందర్ బోధన్ పట్టణంలో 11 సంవత్సరాలుగా సిమెంట్, ఇనుము వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. సోమవారం బోధన్ నుంచి కోరుట్లలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి కావడంతో ఇంటికి వెళ్లలేక పట్టణంలోని ఓ లాడ్జిలో గది తీసుకున్నాడు.

మంగళవారం ఉదయం 3 గంటల సమ యంలో ఓ వాట్సప్ గ్రూప్‌లో, తన భార్య శిరీషకు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మెసేజ్ పంపాడు. అప్రమత్తమైన కు టుంబ సభ్యులు, స్నేహితులు 100 కాల్‌తో పాటు మెట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు లాడ్జికి వెళ్లి చూసేసరికి రాజేందర్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాజేందర్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే తనను ఇద్దరు మోసం చేశారని, 15 సంవత్సరాలుగా డబ్బులు ఇస్తానని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆ ఇద్దరి వల్లే తనకు ఈ పరిస్థితి వచ్చిందని ఇద్దరు పేర్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. అదే విధంగా పలు యాప్‌లలో భార్యకు తెలియకుండా లోన్లు తీసుకున్నాడని వాటి ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తన కూతురు, కొడుకును స్నేహితులు ఆదుకుని ఉన్నత చదువులకు సహకారం అందించాలని అందులో కోరాడు. వ్యాపారి రాజేందర్‌ది స్వస్థలం మల్లాపూర్ మండలం మొగిలిపేట కాగా 15 ఏళ్ల క్రితమే బోధన్ వెళ్లి అక్కడే స్థిరపడినట్లు స్నేహితులు తెలి పారు. భార్య శిరిష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు. మృతుడికి ఎంత అప్పు ఉన్నాదనేది పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మిడ్‌మానేరుకు కొనసాగుతున్న ఎత్తిపోతలు

రామడుగు/బోయినపల్లి, ఆగస్టు 13: రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్ నుంచి శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశయానికి 17వ రోజు నీటి విడుదల కొనసాగుతోంది. మంగళవారం 3,150 క్యూసెక్కుల నీటిని ఎస్‌ఆర్‌ఆర్ డ్యామ్‌కు తరలించారు. ఇప్పటి వరకు గాయత్రి పంప్‌హౌస్ నుంచి రాజరాజేశ్వర జలాశయానికి 13.8 టీఎంసీల నీటిని తరలించినట్లు అధికారులు తెలిపారు. మిడ్‌మానేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 312.79 ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు 16.20 టీఎంసీలు ఉంది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6400, కుడి కాలువకు వంద క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు.

డెంగ్యూతో వ్యక్తి మృతి



సంపత్‌రావు (ఫైల్)

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 13: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్‌కు చెందిన వాటర్ ప్లాంట్ యజమాని జూపల్లి సంపత్‌రావు (42) మంగళవారం డెంగ్యూతో మృతి చెందాడు. తంగళ్లపల్లి మండలం వేణు గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన సంపత్‌రావు దాదాపు 23 సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం సిరిసిల్ల పట్టణం వచ్చి కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. మోహర్‌నగర్‌లో వాటర్‌ప్లాంట్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గురువారం తీవ్ర జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా డెంగ్యూ అని తేలింది. ప్లేట్‌లెట్స్ చాలా వరకు తగ్గిపోవడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ: ఇద్దరికి గాయాలు

గంభీరావుపేట, ఆగస్టు 13: మండల కేంద్రానికి సమీపాన రైస్‌మిల్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మల్లారెడ్డిపేటకు చెందిన కందుకుల నవీన్, నర్మాలకు చెందిన ద్యానబోయిన సురేష్ తీవ్రంగా గాయపడ్డారు. మల్లారెడ్డిపేట నుంచి నవీన్ గంభీరావుపేట మండల కేంద్రానికి వస్తుండగా, లింగన్నపేట నుంచి మండల కేంద్రానికి వస్తున్న సురేష్ బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్రంగా గాయపడిన వీరిద్దరినీ ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్తంభాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్

డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో ప్రమాదం

మెట్‌పల్లి , ఆగస్టు 13(ఇబ్రహీంపట్నం): పట్టణంలోని చైతన్యనగర్‌లో మంగళవారం ఓ ట్రాక్టర్ డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్తంభం విరిగిపడింది. స్థానికుల వివరాల ప్రకారం పట్టణానికి చెందిన డ్రైవర్ చైతన్య నగర్ ప్రధాన విధి గుండా వెళ్తుండగా డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్‌కు హఠాత్తుగా ఫిట్స్ రావాడంతో ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభం సగ భాగం విరిగి ట్రాక్టర్‌పై పడింది. గమ ణించిన స్థానికు లు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫర నిలిపి వేయడంతో ప్రాణాపాయం తప్పింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్‌ను స్థానికులు ప్రథమ చికిత్స అందించడంతో ప్రాణాలతో బయట పడ్డాడు.

గురుకుల పాఠశాలలో ఏసీబీ తనిఖీలు

అసౌకర్యాలపై ఆరుగంటలు పరిశీలన



గురుకుల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఏసీబీ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, వంటశాలను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 13: సిరిసిల్ల పట్టణం పెద్దూరులోని ఇప్పలపల్లి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో హైదారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సోదాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న అసౌకర్యాలపై ఏకకాలంలో ఏసీబీ, ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఇప్పలపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దాదాపు 6 గంటల పాటు తనిఖీలు నిర్వహించారు. అద్దెభవనంలో ఉన్న ఈ పాఠశాలలో పరిశుభ్రత, ఆహారం, 356మంది విద్యార్థులకు సరిపడా సదుపాయాలను, హాస్టల్‌లో రికార్డులు పరిశీలించారు. వంటశాలలో ఆహార నిల్వలు, తయారీ, నిర్వహణ, రికార్డుల ప్రకారం విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలలోని 19 మంది అధ్యాపకులు విద్యార్థులతో ఎలా ఉంటున్నారని ఆరా తీశారు. కాంట్రాక్టరు ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న స్థితిగతులపై అధ్యయనం చేసి రాష్ట్ర ఏసీబీ డీజీకి నివేదిక సమర్పిస్తామని ఏసీబీ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అనూష, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సత్య నారాయణ, లీగల్ మెట్రాలజీ అధికారిణి భూలక్ష్మి, ఆడిటర్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 13: స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ పెద్దపల్లి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం పెద్దపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కడారి సునీల్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాడ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ఉసి గొలుపుతున్నదని, దేశ సమగ్రతకు ఐక్యతకు భంగం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి అడ్డగోలు షరతులు కండిషన్లు పెట్టి హామీల అమలుకు అడ్డుగా చూపెటవద్దన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ రెండు లక్షల రూపాయలు పూర్తిగా తెల్లరేషన్ కార్డు లింక్ లేకుండా రైతుల పాస్‌బుక్ ఆధారంగా రైతుల రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు బంధును వెంటనే అమలు చేయాలని రైతుల పెట్టుబడులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెల్లరేషన్ కార్డులకు వ్యవసాయ భూములు మాగాని, చెలుక రకరకాల ఇబ్బం దులు పెట్టొద్దన్నారు. సెప్టెంబరు నెలలో జరగబోయే స్థానికసంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గోష్క మోహన్, గౌతమ్ గోవర్ధన్, కే కనకరాజు టి మల్లయ్య కోడం స్వామి, గట్టయ్య, రాజమౌళి, పసుల మల్లారెడ్డి, ఆల శ్రీనివాస్‌రెడ్డి, ఓదమ్మ రమ, శంకర్, మానస్, ప్రీతం, టి లక్ష్మణ్, సీపీఐ అనుబంధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

‘హర్ ఘర్ తిరంగా’తో జాతీయ సమైక్యతను చాటండి

బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి



పటేల్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 13: ప్రతి ఇంటిపై మువ్వన్నెలా జెండా ఎగరవేసి మన ఐక్యతను చాటి చెప్పాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల స్వర్గీయ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానీ మోదీ పాలనలో భారతీయులు ఐక్యతో ఉన్నారని ప్రతి పౌరుడు ఇదే ఐక్యతా స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసీఎస్ రాజు, రవీంధర్, ఆన్‌కార్ సుధాకర్, లింగంపేట శ్రీనివాస్, చంద్రశేఖర్‌రావు, అనిల్ తదితరులున్నారు.

మెట్‌పల్లి (ఇబ్రహీంపట్నం) : పట్టణంలో మంగళవారం హర్‌ఘర్ తిరంగ యాత్ర ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ యాత్రను చేపట్టారు. సందర్భంగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే దాము ఇంటి నుంచి పాత బస్టాండ్ వరకు యాత్రను నిర్వహించారు. బొడ్ల రమేష్ మాట్లాడుతూ ప్రధాని సూచన మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటిపైన ఈ నెల 13 నుంచి 15వరకు జాతీయ జెండాల ఎగురవేయాలని కోరారు. మన దేశ ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్, బీజేపీ నాయకులు యాదగిరి బాబు, వడ్డెపల్లి శ్రీనివాస్, గుంటుక సదాశివం, దొనికెల నవీన్, చెట్లపల్లి మీనా, కృష్ణమాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో యాత్ర నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

కోరుట్ల రూరల్: దేశ ప్రదాని నరేంద్ర మోది ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని బీజేపీ, బీజేవైఎం నాయకులు హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అయిలపూర్ గ్రామం నుండి ర్యాలీ మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ బీజేవైఎం నాయకలు మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఈ నెల 15న స్వాతంత్రోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌నగర్ మాజీ సర్పంచ్ తుక్కారం గౌడ్, చిన్నమెట్‌పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మండల అధ్యక్షుడు పంచరి విజయ్ కుమార్, బీజేపీ, బీజేవైఎం నాయకులు రుద్ర శ్రీనివాస్, శంకర్, నరేంధర్, తోట లింగారెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, విటల్ రాజేంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, రాజు, చల్ల లింగారెడ్డి, నక్క మల్లారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొండగట్టులో శ్రావణ సందడి

మల్యాల, ఆగస్టు 13: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో శ్రావణ సందడి నెలకొంది. మంగళవారం వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శిం చుకొని పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు చేశారు. అనంతరం భేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకొని మొక్కులు తీర్చు కున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో రామకృష్ణరావు ఇతర అధికారులు పర్యవేక్షించారు.

ఎంపీడీవోను కలిసిన కార్యదర్శుల కార్యవర్గం

కొడిమ్యాల, ఆగస్టు 13 : మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన కార్యదర్శుల నూతన కార్యవర్గం మంగళవారం ఎంపీడీవో స్వరూపను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వంశీవర్దన్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు రాంకిషన్‌రావు, వివిద గ్రామాల కార్యదర్శులు మహేష్, శేఖర్, స్వామి, తిరుపతి, నవీన్, రాజేష్, మధు పాల్గొన్నారు.

పాడిగేదెల పెంపకంపై శిక్షణ

జగిత్యాలరూరల్, ఆగస్టు 13 : ఐకేపీ మహిళా సంఘాల సభ్యులకు, మహిళాశక్తి పాడిపశువుల పెంపకం నాటుకోళ్ల పెంపకంపై మండల పశువైద్యాధికారులు డాక్టర్ నరేష్‌రెడ్డి, డాక్టర్ హిమజ మంగళవారం ఐకేపీ మండల కార్యాలయంలోని సమావేశమందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గేదెలు, కోళ్లపెంపకం కోసం ఐకేపీ ద్వారా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, వ్యక్తిగత రుణాలను అందిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, రవీంధర్, శ్రీనివాస్, మరియా, అర్బన్ మండ, రూరల్ మండలాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

పెగడపల్లి: పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం పథకాల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని పెగడపల్లి మండల పశు వైద్యాధికారి కోటేశ్వర్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య భవనంలో మండల పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు మంగళవారం పెరటి కోళ్ల పెంపకం, పాడి పశువుల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో ఏపీఎం సమత, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగింపు

జగిత్యాలరూరల్, ఆగస్టు 13 : జగిత్యాల పట్టణంలోని 20 వవార్డులో ఖాళీ స్థలాల్లో పెరుగుతున్న పిచ్చి మొక్కలు అనే కథనం సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురిత మైంది. ఈ కథనానికి స్పందించిన జగి త్యాల టౌన్ మున్సిపల్ అధికారులు ఖాళీస్థలాలకు సంబంధించిన భూయజమానులకు నోటీసులు జారీ చేసి ఖాళీస్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

గొల్లపల్లి: గొల్లపల్లి ప్రభుత్వ కళాశాల పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను మాజీ వైస్ ఎంపీ పీ ఆవుల సత్యం సోమవారం జేసీబీ సహాయంతో తొలగించారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో కళాశాల యాజమాన్యంతో కలిసి మొక్కలు నాటారు. సొంత ఖర్చుల తో పిచ్చి మొక్కలు, పొదలను శుద్ధి చేయించ డంతో పలువురు అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్, రజక సంఘం అధ్యక్షుడు కల కోట సత్యం, కన్ను, చెవుల మద్ది సంతోష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలి

గొల్లపల్లి, ఆగస్టు 13: కోరుట్ల నియోజకవర్గం వర్ష కొండ గ్రామంలో ఈ నెల 15న జరిగే ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధ సభను విజయవతం చేయాలని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యుద్ధ సభ కరపత్రాలను సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతి, బుగ్గారం మండల బాధ్యుడు అనిల్, గొల్లపల్లి మండల బాధ్యుడు అరుణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢ నమ్మకాలు వీడాలి

ఇబ్రహీంపట్నం , ఆగస్టు 13: విద్యార్థులు మూఢ నమ్మకాలు వీడాలని, సైన్స్‌తోనే సమాజాభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మహిళల రక్షణ-మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగహన సదస్సు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ రజిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

మల్లాపూర్, ఆగస్టు 13 : మధ్యాహ్న భోజనం నిర్వహణకు హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వడం వలన పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించలేకపోతున్నామని కార్మికులు వాపోయారు. మంగళవారం మండల విద్యాధికారికి వినతి పత్రం అం దజేసి సమస్యలను వివరించారు. మధ్యాహ్న భోజనం నిర్వహనకు సంబంధించిన ప్రతి పాదన హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఇవ్వడం వలన పనులు చేస్తున్న మధ్యాహ్న కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆరోపించారు. దీంతో ఫౌండేషన్ ఇచ్చిన ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మల్లాపూర్, ఆగస్టు 13 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సీఎంఆర్ఎప్ చెక్కులను అందజేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు.

ప్రజల్లో సేవాభావాన్ని పెంచేందుకే లయన్స్ క్లబ్ ఏర్పాటు

గొల్లపల్లి, ఆగస్టు 13: ప్రజల్లో సేవాభావాన్ని పెంచేందుకే లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఏర్పాటైన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ అనుమండ్ల రాజరెడ్డి, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, లయన్స్ వైస్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం, మోర బద్రేశం, శ్రీనివాస రావు, ఆనంద్, తన్నీరు రాజేందర్, కుంట మల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ పరామర్శ

కోరుట్ల, ఆగస్టు 13 : పట్టణంలోని సదుల వినయ్ కుటుంబ సభ్యులను మంగళవారం దర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల చురుగా పాల్గొంటున్న వినయ్ గత మూడు రోజుల క్రితం మృతి చేసుకోగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మెట్‌పల్లిలో కిడ్నాప్ కలకలం

రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన గుర్తు తెలియని వ్యకలు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (మెట్‌పల్లి) : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడలో మంగళవారం రాత్రి సమయంలో బాలుడి కిడ్నాప్ కలకలం రేపింది. వీధి భిక్షాటనకు వచ్చిన బాలుడిని కిడ్నాప్ చేసిన ఘటన పట్టణంలో సంచలనం రేపింది. బాధిత కుంటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నిర్మల్ జిల్లా ఖానాపూర్ గ్రామానికి చెందిన రాజు - లక్ష్మీ దంపతులు తమ పిల్లలతో వీధి భిక్షాటన చేస్తుంటారు. ఈ క్రమంలో మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం రాత్రి బస చేసారు. రాజు లక్ష్మి దంపుతుల రెండేళ్ల బాలుడు శివప్రసాద్ అక్క అమ్ములుతో కలిసి స్థానికంగా ఉన్న కిరాణం వద్దకు తినుబండారాలు కొనుక్కోడానికి వెళ్లింది. అక్కడికి ద్విచక్ర వాహనం పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి అమ్ములుకు చాక్లెట్ కొనుక్కురాపో అని దుకాణంలోకి పంపించి అక్కడే ఉన్న శివప్రసాద్‌ను గుర్తు తెలియని వ్యక్తి వాహనంపై కూర్చోబెట్టుకుని పరారైయ్యాడు. తమ్ముడు కనిపించకపోవడంతో అమ్ములు విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. వెంటనే తల్లి దండ్రులు పోలీసులకు సమాచారం అందించి స్థానికులు సహాయంతో ఆ ప్రాంతంలో వెతికారు. విషయం తెలుసుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్‌లతో పాటు పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలమ మేరకు కోరుట్ల మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో పోలీసులు ప్రత్యేక బృం దాలుగా ఏర్పడి తనీఖీలు జరుపుతున్నారు.

పట్టణ ఐక్య సంఘం అధ్యక్షుడికి సన్మానం

కొడిమ్యాల, ఆగస్టు 13 : కొడిమ్యాల పట్టణ ఐక్య సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అంకం రాజేశంను మంగళవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడిమ్యాల పట్టణ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం కొడిమ్యాల గ్రామానికి చెందిన జల్ల శ్రీహరి, మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలగుర్తి శంకర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఐక్య సంఘం అద్యక్షుడు రాజేశం, బీఆర్ఎస్ నాయకులు స్వామి, ప్రభుదాస్, మనోజ్ కుమార్, సల్మాన్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మల్యాల, ఆగస్టు 13: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ మేరకు 13మందికి చెక్కులను అందించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. మల్యాల పట్టణంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీంధర్, ఎంపీడీవో స్వాతి, ఆర్ఐ తిరుపతి నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాంలింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్, నెరెళ్ల సతీష్‌రెడ్డి, సంత ప్రకాష్‌రెడ్డి, మ్యాక లక్ష్మన్, ప్రకాష్, ప్రతాప్, కట్కం వినయ్, అనిల్, నరసింహరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు..

ధర్మపురి, ఆగస్టు 13: ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామంలో ముప్కాల్ సబ్ ఇన్‌స్పెక్టర్ చిటనోజు భాస్కరాచారి మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు టై బల్ట్‌లు, ఐడీ కార్డులు మంగళవారం అందిం చారు. తాను పుట్టిన ఊరు విద్యార్థులపై ఉన్న ప్రేమాభిమానంతో తన తండ్రి చేతుల మీదుగా వాటిని అందించారు. తుమ్మెనాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, టీచర్ సముద్రాల శిరీష పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

మెట్‌పల్లి , ఆగస్టు 13(ఇబ్రహీంపట్నం) : పెద్దపూర్ గురుకుల పాఠశాల సందర్శనకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం పట్టణంలోని విజయసాయి సెంట్రల్ హై స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు పుల్ల ప్రదీప్‌గౌడ్‌తో పాటు విద్యార్థులు డిప్యూటీ సీఎంకు, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. మొదటిసారి పాఠశాలకు వచ్చిన భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందించి పూలమాలలు, శాలువతో సత్కారించారు. భట్టి విద్యార్థులకు కరచలనం చేస్తు కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

డిప్యూటీ సీఎంకు వినతులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 13 : మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని కారోబార్‌లు సమస్యలు పరిష్కరించాలని, ఎస్సీ కార్పొరేషన్‌లో ఎంపికైన వారికి నిధులు మంజూరు చేయాలని, కుమ్మరి కులస్తులను బీసీ-బీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని, పింఛన్లు, ఇందిరా ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ పనులు చేసిన వాటికి నిధులు మం జూరు చేయాలని వారి సమస్యలను తెలయజేస్తు వినతిపత్రాలు అందజేశారు.

పద్మశాలి సంఘు కార్యవర్గానికి అభినందన

జగిత్యాల అర్బన్, ఆగస్టు 13: పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యవర్గాన్ని శాలువాతో ఆమె ఘనంగా సత్కరించారు.

● శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులను శ్రీ లక్ష్మీ గణేష్ టెంపుల్ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. నిర్వాహకులు కోటగిరి శ్రవణ్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, తవుటు రాంచంద్రం పాల్గొన్నారు.

● జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను, ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ప్రజాప్రతినిధులు నూతన కమిటీని అభినందించి శుభా కాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

మల్యాలలో టెండర్లు

మల్యాల, ఆగస్టు 13: మల్యాల మేజర్ గ్రామపంచాయితీ కార్యలయం వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్, వారసంత, వాటర్‌ప్లాంట్ నిర్వహణకు గాను పంచాయితీ అధికారులు మంగళవారం టెండర్లు నిర్వహించారు. ఎనిమిది నెలల కాలంకు గాను మార్కెట్, వారసంత రూ.2,30,500 దొంతరవేణి శేఖర్, వాటర్‌ప్లాంట్ రూ.1,15,500 సంత జలంధర్‌రెడ్డి దక్కించుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని 9 గదులకు గాను 8 గదులకు టెండర్లు కాగ వాటి ద్వారా రూ.5,70,780 ఆదాయం సమకూరినట్లు ప్రత్యేక అధికారి వాణీ, పంచాయతీ ఈవో శ్రీకాంత్ తెలిపారు. మండల పంచాయతీ అధికారి ప్రవీన్, జూనియర్ సహాయకులు బాబు, రమేష్ పాల్గొన్నారు.

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్

బీర్‌పూర్, ఆగస్టు 13: ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్ అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరి చేసి డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని, భాషా పండితులకు, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని అన్నారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలని, 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ యూఆర్ఎస్ ఉపాధ్యాయులు సిబ్బందికి కనీస మూల వేతనం ఇవ్వాలని, మహిళ ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికి మినిమం టైమ్ స్కేల్స్‌ను వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొని జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని, 317 జీవో ద్వారా మ్యూచ్‌వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, పెండింగ్‌లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాదక్షులు ఎడ్ల గోవర్దన్, జిల్లా కార్యదర్శి సిర్ప నాగభూషణం, మండల బాధ్యులు ప్రకాష్, భీమరాజ్, మధుసుదన్, సుజాత, చుక్కయ్య పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందిస్తున్న ఎస్టీటీ నాయకులు

వివాహిత ఆత్మహత్య

మల్యాల, ఆగస్టు 13: మల్యాల మండల కేంద్రానికి చెం దిన ఓ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల అంగడిబజారు ప్రాంతంకు చెందిన గుండేటి లావణ్య (32) మంగళవారం సాయంత్రం ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుంది. కుటుంబసభ్యులు గమనించి జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగానే మృతి చెందింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో బుధవారం పోస్టుమార్టం చేయనున్నారు. మృతికి కారణాలు తెలియక పోగ మృతురాలి కుటుంబసభ్యులు నేడు పిర్యాదు అందించనున్నారని ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త, కూతురు, కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 13 : మండలంలోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన వేములవాడ రాజు(38) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మంగళవారం గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వేములవాడ రాజు జీవనోపాధి కోసం అప్పులు చేసి రెండేళ్ల క్రితం గల్ఫ్ వెళ్లి నెల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. చేసిన అప్పులు ఏలా తీర్చాలోనే మనో వేదనతో బాధపడుతున్నాడు. ఈనెల 12న ఇంట్లో ఉరి వేసుకొనగా గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరిలించారు. చికిత్స కోసం డబ్బులు లేకపోవ డంతో జగిత్యాల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఒక కొడుకు, కూతురులు ఉన్నారు.

రైతులతో శాస్త్రవేత్తల వీడియోకాన్ఫరెన్స్

మల్యాల, ఆగస్టు 13: మొక్కజొన్న, వరి పంటలో సస్య రక్షణ చర్యలు, యాజమాన్యంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టరు బద్రు, డీన్ డాక్టర్ శ్రీదేవి పురుగు మందుల అవశేషాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పాం సాగు గురించి ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.వాణి, ఉద్యానవన శాఖ అధికారి దేవిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కె.చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, మంజు ల, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

వైభవంగా మంగళ గౌరీ వత్రాలు



దుర్గా దేవి దేవాలయంలో మంగళగౌరి వత్రంలో పాల్గొన్న మహిళలు

కోరుట్ల, ఆగస్టు 13 : శ్రావణ మాస మంగళవారం పురస్కరించుకుని పట్టణంలోని వివిధ దేవాలయాలలో మంగళ గౌరి వత్రాలను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ దుర్గాదేవి, కొత్త బస్టాండ్ ప్రాంతంలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో సామూహిక మంగళ గౌరి వత్రాలను నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాలలో అర్చన అభిషేక కార్యక్రమాలను జరిపి ప్రత్యేక పూజలను జరిపారు. మంగళ గౌరి వత్రంతో పాటు మహిళలు విష్ణు, లలిత శాస్త్రనామ పారాయణం నిర్వహించారు. దుర్గాదేవి ఆలయంలో బీజేపీ వార్డు కౌన్సిలర్ పెండం గణేష్, వేదపండితులు పాలెపు రాంశర్మ, వినయ్ శర్మ, శుక్లాలతో పాటు దేవాలయ నిర్వహకులు పాల్గొన్నారు.

అవయవదానానికి ముందుకు రావాలి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 13:శరీర అవయవదానం గొప్పకార్యం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచ పట్టణ అవయవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ జగిత్యాల సెం ట్రల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ కుటుంబానికి చెందిన భార్యభర్తలు తమ మరణాంతరం శరీర దానాన్ని చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మేరకు ధరూ ర్ క్యాంప్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సమక్షంలో జిల్లా కేంద్రానికి చెందిన దంపతులు కస్తూరి లక్ష్మణ్, గంగమ్మలు మరణాం తరం తమ దేహాలను వైద్య కళాశాలల్లో విద్యార్థుల జ్ఞానం కోసం అనాటమీ విభాగానికి దానం చేస్తున్నట్లు ప్రకటించారు. దాతలను పలువురు అభినం దించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, నాయకులు సుధాకర్, అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, వంశీ, బాబు, జగన్, ప్రభాకర్ రావుతో పాటు రోటరీ క్లబ్ సభ్యులు కృష్ణ, శ్రీనివాస్, సూర్యం తదితరులున్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

కోరుట్ల రూరల్, ఆగస్టు 13 : కోరుట్ల మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ సాగుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిండం విమర్శలకు తావిస్తోంది. స్వయంగా కలెక్టర్ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని నాగులపేట, సంగెం, కల్లూర్, పైడిమడుగు గ్రామాలతో పాటు కోరుట్ల పట్టణ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. నాగులపేట గ్రామ శివారులోని సైపన్ ప్రాంతాలతో పాటు కథలాపూర్ మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ వాగు నుంచి నాగులపేట మీదుగా కోరుట్ల, జగిత్యాల పట్టణాలకు బారీగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నెల రోజుల క్రితం నాగులపేట గ్రామంలో అధికంగా ఇసుక నిలువలు ఉన్నాయని కొందరు యువకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా మైనింగ్ రెవెన్యూ అధికారులు గ్రామంలో సుమారు 300 అక్రమ నిలువలను స్వాధీనం చేసుకోని ట్రాక్టరు యజమానులకు జరిమానాలు విధించారు. మరుసరి రోజు కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి అనంద్ కుమార్ కోరుట్ల మండలంలోని నాగులపేట, పైడిమడుగు గ్రామాలను సందర్శించి అక్కడి అక్రమ నిలువలను గుర్తించి వాగుకు వెళ్లే దారుల్లో కందకాలు ఏర్పాటు చేసి వాహనాలు వాగులో వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయి అధికారులు, రెవెన్యూ అధికారు లకు సూచించి పోలీసు వారికి పెట్రోలింగ్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా కలెక్టర్ సత్యప్రసాద్ నూతనంగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం నాగులపేట సైపన్ సందర్శించి అక్కడ జరుగుతున్న అక్రమ ఇసుక రవాణపై ఆరా తీసారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదుచేసి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. కొద్ది రోజులు ఆగిన దందా ప్రస్తుతం మళ్లీ మొదలైంది. ఇసుక రవాణతో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను కూడ అధికారులు పరిగణలోని తీసుకోకపోవడం వివర్శలకు తావిస్తున్నాయి. పట్టణంలోని బోమ్మన రోడ్డులో నాలుగు నెలల్లో రెండు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోని మెట్‌పల్లి, నాగులపేట గ్రామాలకు చెందిన వ్యక్తులు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్న ఇసుక రవాణకు బ్రేక్ పడకపోవడం విచారకరం.



ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుక

అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంటాం

తహసీల్దార్ కిషన్

అక్రమ ఇసుక రవాణ నివారణపై ప్రత్యేక చర్యలు చెపడుతున్నాం. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీసుల పర్యవేక్షణలో కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాలలో పాటు మండలోని నాగులపేట, పైడిమడుగు, సంగెం, కల్లూర్ గ్రామాల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నాం. నిరంతరం అక్రమ ఇసుక రవాణపై నిఘా ఉంచామని వ్యవసాయ పనులకు కోనుగోలు చేసిన ట్రాక్టర్ ఇసుక రవాణకు వాడుతే చట్టపరమైన్య చర్యలు తీసుకోని రైతుకు ప్రభుత్వం అందిచే లబ్ది పొందకుండా ఉన్నత అధికారులకు నివేదించనున్నం.